# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 13.08.2025 | 24 క్యారెట్లు 10,140.00 | కిలో వెండి 1,15,000 | 28 °C | సంపుటి:3 | సంచిక:226

www.vishalabharati.com




## అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు: సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు
- జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్స్
- ఎంతటి భారీ వానలు వచ్చినా.. ప్రాణ నష్టం జరగకుండా చూడాలి
- వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలి
- అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలన్నారు
- - విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 24X7 అందుబాటులో ఉండాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎంతటి భారీ వానలు వచ్చినా.. ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న 72 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు కాజ్‌వేలు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలని సూచించారు. పశువులు, గొర్రెలు, మేకల కాపర్లు తరచూ వాగుల్లో చిక్కుకుపోతున్నారని.. ఈ విషయంలో ముందస్తుగా వారిని

మిగతా 2 లో

## బీజేపీలో టికెట్ గ్యారెంటీ ఉండదు



- ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే
- పార్టీ రాష్ట్ర నాయకత్వంపై అసహనంతో ఆయన రాజీనామా
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం కండువా కప్పుకున్నారు
- మరికొందరు మాజీలు సైతం బీజేపీలో చేరేందుకు రెడీగా ఉన్నారు
- చేరే ముందు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకోవాలన్నారు టికెట్ గ్యారెంటీ ఉండదని రాజాసింగ్ అన్నారు
- తెలంగాణ బీజేపీలో కొందరు తమదే పెత్తనం అని భావిస్తున్నారు

2 లో



# అన్నదమ్ములం ఇద్దరం సమర్థులమే..!

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి వస్తుందని భావించారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని అంతా భావించారు. అయితే రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చోటు దక్కలేదు. పోనీ మంత్రివర్గ విస్తరణలో వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భావించారు. కానీ విస్తరణలో కూడా చోటు దక్కించుకోలేకపోయారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి అంశం

మిగతా 2 లో

- రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చోటు దక్కలేదు
- మంత్రివర్గ విస్తరణలో వస్తుందని రాజగోపాల్ రెడ్డి భావించారు
- కానీ విస్తరణలో కూడా చోటు దక్కించుకోలేకపోయారు
- ఈ క్రమంలో మంత్రి పదవి అంశం హాట్ టాపిక్‌గా మారింది
- రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి విషయంలో తగ్గేదే లే అంటున్నారు
- 9 మంది ఎమ్మెల్యేలున్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులున్నారు
- నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటని అన్నారు



## మూసీ ఉగ్రరూపం

- గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి
- అంబర్‌పేట్ వద్ద మూసారాంబాగ్ వంతెనపై వరద నీరు ప్రవహిస్తోంది
- బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు
- అంబర్‌పేట్ -దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే వాహనదారులను దారి మళ్లించారు
- మూసీ నదిపై ముఖ్యమైన ప్రాంతాల్లో 15 వంతెనలు నిర్మించాలని ప్రణాళికలు
- దాదాపు రెండేళ్లయినా కేవలం 20 శాతమే పూర్తవడం గమనార్హం

2 లో

## సీబీఐ చేతికి లాయర్ వామనరావు దంపతుల హత్య కేసు

- వామనరావు దంపతుల కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- సిబిఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు
- కేసును సిబిఐకి బదిలీ చేయాలని కోర్టును ఆశ్రయించారు
- జస్టిస్ ఎస్‌కే సింగ్‌ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని ఆదేశించింది
- ఫిబ్రవరి 17 ,2021లో నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరఫున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని

మిగతా 2 లో





## అజహరుద్దీన్‌కే జూబ్లీహిల్స్ అసెంబ్లీ టిక్కెట్

- జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టిక్కెట్ కోసం రేసు గట్టిగానే జరుగుతోంది
- ఈ రేసులో అజహరుద్దీన్ ముందంజలో ఉన్నట్లుగా కనిపిస్తోంది
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం కండువా కప్పుకున్నారు
- ఆయనకు నేరుగా కాంగ్రెస్ హైకమాండ్ తో పరిచయాలు
- దీంతో అక్కడి నుంచే తన పేరును ఖరారు చేసుకుంటున్నారు
- మంగళవారం సోనియాతో పాటు రాహుల్ గాంధీతోనూ సమావేశయ్యారు
- ఎన్నికల టిక్కెట్ అంశంపై హామీ పొంది ఉంటారని భావిస్తున్నారు

2 లో



# అన్నదమ్ములం ఇద్దరం సమర్థులమే..!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పదవి విషయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తగ్గేదే లే అంటున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా తనకు మంత్రి పదవి దక్కకపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూనే అక్కసు వెళ్లగక్కుతున్నారు. తాజాగా మునుగోడు నియోజకవర్గంలో పర్యటించిన ఆయన 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండగా లేనిది 11 ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటి అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు.

**ఖమ్మకు ఒప్పు..నల్గొండకు తప్పా...?**

మంత్రి పదవి విషయంలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండగా లేనిది 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్లగొండ జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయిస్తే తప్పేముంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మంకు ఒప్పు.. నల్లగొండకు తప్పా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. మునుగోడు మండలం ఎలగలగూడెం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు.. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

**మా ఇద్దరికీ మంత్రిపదవులు ఇస్తే తప్పేంటి...?**

మంత్రి పదవి ఇస్తామని కేబినెట్‌లోకి తీసుకుంటామని హామీ ఇచ్చినప్పుడు పార్టీ పెద్దలకు తెలియదా తాము ఇద్దరం అన్నదమ్ములం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. 'నన్ను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు తెలవదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని, అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని, మా ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి?'అని



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చి, పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించిన తర్వాత ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పదవి విషయంలోనో నాకు అవమానం జరిగినా పర్వాలేదని మునుగోడు ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు అంటూ ఘాటుగా హెచ్చరించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**మునుగోడుకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్లే...**

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని... ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే భావిస్తాను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎర్రజెండా నాయకులు తన పోరాటానికి మద్దతు నిలవాలని చెప్పుకొచ్చారు. మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటి వరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి నిధులు విడుదల చేయాలని....ఒక్క రూపాయి కూడా ఆపొద్దని ప్రభుత్వాన్ని కోరారు. నాకు పదవులు ముఖ్యం కాదని ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యమన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# అజహరుద్దీన్‌కే జూబ్లీహిల్స్ అసెంబ్లీ టిక్కెట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ కోసం రేసు గట్టిగానే జరుగుతోంది. అయితే ఈ రేసులో అజహరుద్దీన్ ముందంజలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆయనకు నేరుగా కాంగ్రెస్ హైకమాండ్ తో పరిచయాలు ఉండటంతో అక్కడి నుంచే తన పేరును ఖరారు చేసుకుంటున్నారు. మంగళవారం సోనియాతో పాటు రాహుల్ గాంధీతోనూ అజహరుద్దీన్ సమావేశం అయ్యారు. సోనియా సాధారణంగా పార్టీ నేతలకు అపాయింట్ మెంట్లు ఇవ్వడం లేదు. కానీ అజహరుద్దీన్ కు ఇచ్చారు. ఫోటోలు దిగారు. రాహుల్ గాంధీ కూడా అజహర్‌తో మాట్లాడారు. మర్యాదపూర్వకంగా కలిసిన అసెంబ్లీ ఎన్నికల టిక్కెట్ అంశంపై హామీ పొంది ఉంటారని భావిస్తున్నారు.

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ లో నుంచి మహ్మద్ అజహరుద్దీన్ పోటీ చేశారు. టిక్కెట్ ను చివరి క్షణంలో ఖరారు చేయడంతో పదహారు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. చివరి క్షణంలో టిక్కెట్ కేటాయించినా గట్టి పోటీ ఇచ్చానని ఈ సారి తాను విజయం సాధిస్తానని అజహరుద్దీన్ అంటున్నారు. ఇటీవల ఆయన తానే పోటీ చేస్తానని ప్రకటించారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్ల లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడం లేదని ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న తనకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణు గోపాల్ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. దానికి తగ్గట్లుగానే హైకమాండ్ తో అజహర్ భేటీ అయ్యారు.

జూబ్లీహిల్స్ టిక్కెట్ రేసులో నాంపల్లీ నాయకుడు ఫిరోజ్ ఖాన్, ఇర్ఫాన్ అజీజ్, ఫహీమ్ కురేషీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మైనార్టీ ఎమ్మెల్యే కూడా లేరు. జూబ్లీహిల్స్ నుంచి మైనార్టీ నేతకే చాన్స్ ఇవ్వనున్నారు. ఈ సారి మజ్లిస్ మద్దతు కూడా లభించడం ఖాయం కావడంతో ఇక్కడ గెలిచే వారికి మంత్రి పదవి వస్తుందని భావిస్తున్నారు. అందుకే పోటీ మరింత తీవ్రంగా ఉంది. ఈ పోటీలో హైకమాండ్ తో ఉన్న పరిచయాలతో అజహద్దీన్ ముందుకు వెళ్తున్నట్లుగా కనిపిస్తున్నాయి.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఆయన వరుసగా మూడు సార్లు విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ



విజయం సాధించాలని పట్టుదలగా ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ తరపున పార్టీ నేతలు పని ప్రారంభించారు. ఇంచార్జుల్ని నియమించారు. ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ నేతలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తున్నారు.

# బీజేపీలో టికెట్ గ్యారెంటీ ఉండదు: రాజాసింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పార్టీ రాష్ట్ర నాయకత్వంపై అసహనంతో ఆయన రాజీనామా చేయగా.. హైకమాండ్ ఆమోదించింది. ప్రస్తుతం ఆయన ఏ పార్టీలోనూ చేరలేదు. ఇక ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు సైతం బీజేపీలో చేరేందుకు రెడీగా ఉన్నారని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లీకులిచ్చారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరేవారికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక సూచనలు చేశారు. బీజేపీలో చేరే ముందు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకోవాలని, పూర్తి స్థాయి చర్చలు జరిపి రావాలని ఆయన సూచించారు. పార్టీలో తమకు అనుకూలంగా ఏమీ జరగదని, కార్యకర్తలకు పదవులు ఇప్పించలేరని, టికెట్ గ్యారెంటీ ఉండదని రాజాసింగ్ అన్నారు. తాను 11 ఏళ్లుగా పార్టీలో అణచివేతను ఎదుర్కొంటున్నానని, తమ నియోజకవర్గంలో తమకు కాకుండా ఇతరులకు పదవులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బీజేపీలో చేరినప్పుడు ముందు వరుసలో ఉన్నప్పటికీ.. తరువాత చివరి స్థానానికి చేరుకుంటారని, ఎన్నికల్లో టికెట్ వస్తుందనే గ్యారెంటీ ఉండదని చెప్పారు. విజయశాంతి, జితేందర్ రెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి వంటి నేతలు ఎందుకు పార్టీని వీడి వెళ్లారో వారితో మాట్లాడి తెలుసుకోవాలని రాజాసింగ్ సలహా ఇచ్చారు.



తెలంగాణ బీజేపీలో కొందరు తమదే పెత్తనం అని భావించడం వల్లనే పార్టీ సర్వనాశనం అవుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాక్షసులు నాశనమైన తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తల ఆశీస్సులతో ముఖ్యమంత్రి కూడా బీజేపీ నుంచే వస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రాజాసింగ్ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. గువ్వల బాలరాజు బీజేపీలో చేరిన నేపథ్యంలో రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీలో ఇతర పార్టీల నుంచి వస్తున్న నేతలకు తగిన గౌరవం దక్కడం లేదని రాజాసింగ్ ఆరోపిస్తున్నట్లుగా ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# సీబీఐ చేతికి లాయర్ వామనరావు దంపతుల హత్య కేసు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులను ఆదేశించింది.

ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది.

**వామనరావు దంపతుల హత్య కేసులో సంచలన విషయాలు...**

పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని బెదిరించారు.

అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి

- వామనరావు దంపతుల కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- సిబిఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు
- కేసును సిబిఐకి బదిలీ చేయాలని కోర్టును ఆశ్రయించారు
- జస్టిస్ ఎస్‌కే సింగ్‌ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని ఆదేశించింది

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి. లాయర్ వామనరావు దంపతుల హత్యపై హైకోర్టు న్యాయవాదులు ఆ సమయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సుపారీ హత్యేనని ఆరోపించారు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సైతం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# మూసీ ఉగ్రరూపం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలో కురిసిన భారీ వర్షాలకు అంబర్‌పేట్ వద్ద మూసారాంబాగ్ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. రోజురోజుకూ వరద ప్రవాహం పెరగడం వల్ల బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే వాహనదారులను దారి మళ్లించారు. మలక్‌పేట్ నుంచి మూసారాంబాగ్ బ్రిడ్జి మీదుగా అంబర్‌పేట్ పరిసర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులను కూడా దారి మళ్లించారు.

**వర్షాకాలంలో తీవ్రమైన సమస్యగా...**

మలక్‌పేట్ నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకున్నారు. మూసారాంబాగ్ బ్రిడ్జి పైనుంచి వరద నీరు ప్రవహించిన ప్రతిసారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన పనులు మొదలు పెట్టి దాదాపు రెండేళ్లయినా కేవలం 20 శాతమే పూర్తవడం గమనార్హం.

**మూసీలో పెరిగిన వరద ప్రవాహం - మూసారాంబాగ్ వంతెనపై రాకపోకలు బంద్...**

మూసీ నదిపై ముఖ్యమైన ప్రాంతాల్లో 15 వంతెనల నిర్మాణానికి ప్రణాళిక జరగ్గా, కేవలం రెండుచోట్లే పనులు మొదలయ్యాయి. వాటిలో ఓ చోట పనులు అర్ధాంతరంగా నిలిచిపోగా, మిగిలిన ఒక్క పనిని కూడా జీహెచ్‌ఎంసీ సకాలంలో పూర్తి చేయలేక నానా అవస్థలు పడుతోంది. మూసారాంబాగ్‌లో రెండేళ్ల కిందట హైలెవల్ బ్రిడ్జి పనులు మొదలవగా ఇప్పటికీ కేవలం 20 శాతం పనులే జరిగాయి. నత్తనడకన సాగుతున్న పనులతో అంబర్‌పేట్, మలక్‌పేట్ మధ్య రాకపోకలు సాగించే వాహనదారులు చినుకు పడితే అంతే నరకం చూస్తున్నారు. వాహనదారులు అదనంగా 5 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

**భూసేకరణ అయ్యేనా...**

జంట జలాశయాల నుంచి మూసీలోకి నీటిని వదిలినప్పుడు నదిలోని ప్రవాహం మూసారాంబాగ్ బ్రిడ్జి అంచునుతాకేది. పాతకాలం బ్రిడ్జి అయినందున వరద ఉధృతి పెరిగిన ప్రతి సందర్భంలోనూ ట్రాఫిక్ పోలీసులు ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపేసేవారు. ఇలాంటి పరిస్థితి మంచిరేవుల తదితర ప్రాంతాల్లో కూడా ఉంటుంది. సమస్య పరిష్కారానికి గత బీఆర్ఎస్ సర్కారు మూసీపై 15 చోట్ల ఎత్తయిన వంతెనలను నిర్మించేందుకు రూ.545 కోట్లతో ముందస్తు ప్రణాళికను సైతం సిద్ధం చేసింది.

**మూసీనది పునరుజ్జీవ కార్యక్రమం...**

సన్‌సిటీ, అత్తాపూర్, పీర్జాదిగూడ, మూసారాంబాగ్ ప్రాంతాల్లో బ్రిడ్జీల నిర్మాణానికి మట్టి పరీక్షలు కూడా పూర్తి అయ్యాయి. చివరకు మూసారాంబాగ్ వద్ద జీహెచ్‌ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), పీర్జాదిగూడలో హెచ్‌ఆర్‌డీసీఎల్ (హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థ) పనులను చేపట్టాయి. అంతలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. సీఎం రేవంత్‌రెడ్డి మూసీనది పునరుజ్జీవ కార్యక్రమాన్ని చేపడతామనడంతో ఇక్కడ ఫుల్‌స్టాప్ పడింది. మూసీ నది మాస్టర్ ప్లాన్ అధ్యయనం పూర్తయ్యాకే వంతెనలను నిర్మించాలని సర్కారు నిర్ణయించింది. దాంతో పీర్జాదిగూడలోని పనులను హెచ్‌ఆర్‌డీసీఎల్ అర్ధాంతరంగా మధ్యలోనే నిలిపేసింది.

తీవ్రమైన వరద సమస్య వల్ల ఒక్క మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణానికే ప్రభుత్వం అంగీకరించింది. అక్టోబరు 2023లో జీహెచ్‌ఎంసీ రూ.34 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించగా ఇప్పటివరకు కేవలం రూ.8 కోట్ల నిధులు మాత్రమే ఖర్చు చేశారు. అంబర్‌పేట్ నుంచి మలక్‌పేట్ వైపు బ్రిడ్జి కోసం 52 ఆస్తులను సేకరించాల్సి ఉండగా వాటిని ఇచ్చేందుకు యజమానులు ససేమిరా అంటున్నారు. భూసేకరణ సమస్యతో ఇంజినీర్లు మూసీ నదిలోనే నాలుగు పిల్లర్లు నిర్మించి స్లాబు పనులకే పరిమితమయ్యారు. కానీ లక్ష్యం ప్రకారం రెండేళ్లలో మొత్తం పనులు పూర్తవాల్సి ఉండగా పరిస్థితి చూస్తే నాలుగేళ్లు పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు: సీఎం రేవంత్ రెడ్డి



- తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు
- జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్స్
- ఎంతటి భారీ వానలు వచ్చినా.. ప్రాణ నష్టం జరగకుండా చూడాలి
- వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలి
- అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలన్నారు
- విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 24X7 అందుబాటులో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు.

ప్రత్యేకాధికారులను నియమించండి...

ఎక్కడైనా ఎవరైనా ప్రమాదవశాత్తూ చిక్కుకుంటే వారిని తక్షణమే బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని రేవంత్ రెడ్డి చెప్పారు. అదే సమయంలో పశు నష్టం జరగకుండా చూడాలన్నారు. అతి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలు ఉన్న జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని... అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగొద్దు... రెండు రోజుల్లో ఎంత వర్షపాతం వస్తుంది. ఎలా ఎదుర్కోవాలనే దానిపై మాన్యువల్స్ ఉన్నాయని కానీ వాతావరణ మార్పులతో రెండు గంటల్లోనే రెండు నెలల వర్షపాతం కురుస్తోందని, క్లౌడ్ బరస్ట్‌తో ఊహించనంత నష్టం వాటిల్లుతోందని సీఎం తెలిపారు. క్లౌడ్ బరస్ట్ పరిస్థితులను ఎదుర్కొనే వ్యూహాలను సిద్దం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఊహించనంత వర్షపాతంతో గతంలో ఖమ్మం, వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రాణ నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని, అటువంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కావడానికి వీల్లేదని సీఎం అన్నారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్త**

ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లోపై పూర్తి అవగాహనతో ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. జల విద్యుత్ తయారీపైనా దృష్టి సారించాలని, అదే సమయంలో నీటి విడుదలపై పూర్తి సమాచారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 24X7 అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, విద్యుత్ స్తంభాలు, ఇతర సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు.

**ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి...**

వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో అవసరమైన మందులు ఉంచాలని, గర్భిణులను తక్షణమే తరలించేలా అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. అన్ని పట్టణాల్లో లోతట్టు ప్రదేశాల నుంచి ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని, వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. పిడుగుపాటుతో పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయినప్పుడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించి బాధితులకు పరిహారం అందేలా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు చెప్పారు.

**సెలవులపై నిర్ణయం తీసుకోండి**

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్‌లు సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, ఎంఏయూడీ.. ప్రతీ విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. ఐటీ, విద్యా శాఖ ఉన్నతాధికారులు పరిస్థితిపై సమీక్షించి వర్క్ ఫ్రం హోం.. సెలవుల విషయమై నిర్ణయం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
13.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ప్రతి ఇంటిపై జెండా ఎగిరించాలి



**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామంలో B/39Bn CRPF ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ప్రతి ఇల్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య అమృతాన్ని జరుపుకుందాం అంటూ నినాదాలు చేసి రహదారిపై ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో B/39 CRPF పేరూరు, అసిస్టెంట్ కమాండెంట్ చమే నారాయణ్ తుకారాం, ఇన్స్పెక్టర్ లాల్ బాబు సింగ్ సీ ఆర్ పీ ఎఫ్ సిబ్బంది, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# కోటి రూపాయల పొదుపు సంఘం డబ్బులు స్వాహా



- డ్వాక్రా మహిళలకు కుచ్చుటోపీ
- పూర్తిగా కనబడుతున్న అధికారుల పర్యవేక్షణ లోపం
- గతంలో యాచారం మండలంలో ఇదే తంతు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఫోర్జరీ సంతకాలతో అమాయక మహిళలకు కుచ్చుటోపి వేసిన సంఘటన యాచారం మండల కేంద్రంలని చౌదర్ పల్లి, గ్రామంలో చోటుచేసు కోండి.. గ్రామస్తులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గౌరి, తిరుమల, దుర్గ బాయి, హారతి, సాయిరాం, మల్లన్న, శ్రీనిధి, మణికంఠ, డ్వాక్రా గ్రూపులతో పాటు దాదాపు 25 మహిళా గ్రూపుల సభ్యులకు తెలియకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేసి దాదాపుగా ఒక కోటి వరకు స్వాహా చేసినట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఎస్బీఐ బ్యాంకు ముందుబ్యాంకు సేవలను అడ్డుకొని నిరసన చేపట్టారు. ప్రతి నెల బ్యాంకుకు వెళ్లి డబ్బులు చెల్లించి తాము తీసు కున్న అప్పును మొత్తం కట్టేసిన ఇంకా తీరలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారని తాము చెల్లించిన స్లిప్పులపై స్టాంపు మేము వెయ్యలేదని అధికారులు అంటున్నారని బుక్ కీపర్ బ్యాంకు మేనేజర్ కలిసే నిధులను స్వాహా చేశారని విమర్శిస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని బ్యాంకు మేనేజర్ వచ్చి సమాధానం చెప్పాలని తేల్చి చెబుతున్నారు. గతంలో యాచారం మండలంలో ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది.

## అబ్దుల్లాపూర్మెట్ మండల బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యుల ఎన్నిక



- మండల పార్టీ అధ్యక్షులుగా బబ్బురు సాయికుమార్,
- ప్రధాన కార్యదర్శులుగా మేడిపల్లి వెంకటేశం గౌడ్,నవీన్, కోశాధికారి సుధాకర్
- పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు అబ్దుల్లాపూర్మెట్ మండల బిజెపి కార్యాలయం నందు నియామక పత్రాలు అందజేత

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం బిజెపి పార్టీ 12 మంది సభ్యులతో మండల కార్యవర్గ సభ్యులను నియమించి నియామక పత్రాలను మండల పార్టీ కార్యాలయం నందు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బిస్ పాపయ్య, రంగ జంగమయ్య, బొడిగె గోవర్ధన్, రమాదేవి, కొండల్ రెడ్డి సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు, అధ్యక్షులుగా ఈనంగూడ గ్రామానికి చెందిన బబ్బురు సాయికుమార్ గౌడ్ నియమించగా మరో పదకొండు మంది సభ్యులతో మండల కమిటీని అధిష్టానం ఏర్పాటు చేసిందని పార్టీ సీనియర్ నాయకులు బీస్ పాపయ్య తెలిపారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కొరకు అధిష్టానం నిర్ణయం వరకు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మా వంతు కృషి చేస్తామని తమకు పదవులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వెంకటేశం, యు నవీన్, ఉపాధ్యక్షులుగా సురేఖ,ప్రకాష్, సురేష్ ముదిరాజ్, రమేష్ గౌడ్ నియమితులయ్యారు, వేణు ప్రకాష్ చారి ఎస్ పద్మ సిహెచ్ మల్లేష్ బి మనోహర సెక్రటరీగా పి సుధాకర్ కోశాధికారిగా పార్టీ అధిష్టానం నిర్ణయం చేసిందని అన్నారు, ఈ కార్యక్రమంలో బలిజ కూడా మాజీ సర్పంచ్ బుర్ర వీరస్వామి, నాయకులు శ్రావణ్ చారి, బుడిగె సురేష్ ఎం సి యాదగిరి, సత్యనారాయణ వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కొరకు సీఎంని కలిసిన వినయ్ కుమార్ రెడ్డి



**ఆర్మూర్, విశాలభారతి:**
ఆర్మూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిధులు కావాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఆర్ అండ్ బి రోడ్లకు మరియు పంచాయతీ రాజ్ రోడ్లకు, ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను నియమించి ఆసుపత్రికి కావలసిన పరికరాలను కేటాయించి ప్రత్యేక ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 20 కోట్లు కేటాయించాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ జలపల్లి నరేందర్ ప్రధాన కార్యదర్శి సదా లక్ష్మీ శంషాబాద్ కాంటెస్ట్ జడ్పిటిసి గడ్డం విజయ శేఖర్ యాదవ్ డిసిసి అధికార ప్రతినిధి సులోచన గా మహిళా అధ్యక్షురాలు రమాదేవి
శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించి అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి పైన ర్యాలీ నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులుజాతీయ రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. తప్పు చేయకుంటే మోడీ ఎందుకు భయపడుతున్నాడని అన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ఎన్నికల కమిషన్ నీ కలవడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేశారనీ, భారత రాజ్యాంగం ప్రకారం ఒకవ్యక్తికి ఒక ఓటు ఉండాలనే నినాదంతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ముందుకు కొనసాగుతున్నడని అమెరికా లాంటి దేశాల్లో కూడా బ్యాలెట్ పేపర్ వాడుతున్నారని చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్ లేకపోతే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయిదే కాదని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం
శేఖర్ యాదవ్ జల్పల్లి నరేందర్ సంజయ్ యాదవ్, శంషాబాద్ కాంటెస్ట్ జడ్పీటీసీ గడ్డం




విజయ యాదవ్ బొబ్బిలి శేఖర్ శంషుద్దీన్ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ తాజ్ బాబా గణేష్ నాయక్ బంగారం కుమార్
అంజయ్య యాదవ్ ప్రవీణ్ మీట్టు బతుకు నరసింహ శ్రీధర్ యాదవ్ రవి నాయక్ అక్రమ్ భాయ్ జయమ్మ లింగం గౌడ్ రఘు శ్రీనివాస్ యాదవ్ గన్నీ బాయ్ చందు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన ఉప్పల దంపతులు

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని సాయి శ్రీనివాస బాటిల్స్ కంపెనీలో రేణుక ఎల్లమ్మ తల్లి కి కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉప్పల కుటుంబ సభ్యులు ఉప్పల స్వప్న , సాయి కిరణ్ కోడలు శార్వారీ, ఉప్పల సాయి తేజ బంధువులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని నందివనపర్తిలో పూర్తిస్థాయిలో గ్రామమంతటా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని ప్రగతి పథంలో నిలుపుతామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నంది వనపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి అయ్యాయని, మిగతా కాలనీలలో సీసీ రోడ్లు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి , నాయకులు మూడెడ్ల వెంకట్ రెడ్డి , నర్ర భాష , ఎండి షాహిద్, కొండాపురం జంగయ్య , ముచ్చర్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**హాస్టల్ లో ఉరి వేసుకొని బలవన్మరణం**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
గండిపేట బీటెక్ చదువుతున్న ఓ విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన ముల్లపాటి సాయి కిరణ్ నార్సింగిలో హాస్టల్ నిర్వహిస్తున్నాడు. నిజామాబాద్ జిల్లాకు చెందిన సుస్మిత (18) హాస్టల్లో ఉంటూ స్థానికంగా ఇబ్రహీంబాగ్ లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతుంది. ఇదిలా ఉండగా, సుస్మిత సోమవారం గదిలో ఉంది. రూమ్ మెట్ అయిన మరో విద్యార్థిని సాయంత్రం వచ్చి తలుపు తట్టగా లోపలి నుంచి స్పందన రాలేదు. నిర్వాహకులకు చెప్పగా అక్కడికి చేరుకొని తలుపులు తీసి చూడగా సుస్మిత ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతురాలిని నిజామాబాద్ జిల్లా అక్కునూరు గ్రామానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. సుస్మిత కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడిందా లేక మరి ఇంకే కారణం తోనైనా ఉరి వేసుకుందా అనే కోణంలో పోలీసులు విచారణ. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.



## చెత్తాచెదారం చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలి

**హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శుభోదయ కాలనీలో ఉన్నటువంటి వరద నీటి కాలువ వద్ద చెట్లు, చెత్తాచెదారం చేరి వర్షపు నీరు వెళ్లకుండా అడ్డుగా ఉండడంతో వర్షాలు పడినప్పుడల్లా వర్షపు నీరు కాలనీ రోడ్లపై నిలిచి కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలపడంతో కార్పొరేటర్ ఆదేశాలతో హైడ్రా సిబ్బంది వరద నీటి కాలువ వద్ద ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని జేసీబీ యంత్రాంగం సహాయంతో తొలగించడం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్లో ఉన్నటువంటి వరద నీటి కాలువల వద్ద ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని శుభ్రపరచాలని హైడ్రా సిబ్బందికి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ( కాలనీ అధ్యక్షులు) నర్సింహా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .



# అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేత



- యాచారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని నూతన సహకార సంఘం బ్యాంక్, సహకార సంఘం గోడౌన్ లను ప్రారంభించారు. అనంతరం యాచారం మండల కేంద్రం లోని సామాజిక ఆసుపత్రిని ఎమ్మెల్యే అధికారులతో కలిసి పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో వైద్య అధికారులతో కలిసి ఆస్పత్రిలో పర్యటించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక వైద్యశాల పునర్ ప్రారంభాన్ని స్వాగతిస్తున్నామని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పేద వారికి నాణ్యమైన మందులు పంపిణీ చేయాలని, పేదలకు ఖరీదైన ఉచితంగా వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. నంది వనపర్తి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పునర్ నిర్మాణం పనులు విషయం అడిగి తెలుసుకున్నారు. పనిలో నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మండల కేంద్రము లోని సాయి శరణం గార్డెన్లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు నేడు అర్హులైన వారందరికీ అందించినట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డు ద్వారానే లబ్ధి జరుగుతుందని, గ్రామపంచాయతీ కార్యదర్శులు అందర్నీ సమావేశం స్టేజి వద్దకు పిలిపించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యదర్శులు నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లి నానక్ నగర్ గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీల శంకుస్థాపనలు చేపట్టారు. సుమారు అన్ని గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. రెవెన్యూ శాఖలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులు నేటికీ పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విలేకరులు అడగగా తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఉపేక్షించేది లేదని తెలిపారు. సోమవారం మేడిపల్లి గ్రామంలో ట్రాక్టర్ కిందపడి గాయాల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలిక కుటుంబాన్ని ఎమ్మెల్యే పరమార్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, ,పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి , మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి గురించి వివరించిన రైటర్



**దేవరుప్పుల, విశాలభారతి:**
వర్షం వచ్చేముందు గర్జించి స్వాగతం పలుకుతున్న మేఘం కూడా ఒంటరే. చీకటిని చీల్చుకొని తన ప్రకాశవంతమైన కిరణాలతో పుడమిని ముద్దాడే సూర్యుడు కూడా ఒంటరే. కూని రాగాలు తీస్తూ తన తోడు కోసం అనంతదూరాలకు వెళ్ళి చెట్టుకొమ్మలో సేదదీరుతున్న కోయిల కూడా ఒంటరే. ఆకాశంలో చుక్కలు వచ్చేవరకు బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్న చంద్రుడు కూడా ఒంటరే. దూరాన ఉన్న పంట పొలాలు ఆకు పచ్చ పరదను కప్పుకోగా చూసి మైమరిపించే మన మనసు కూడా ఒంటరే

తీరానికి చేరుకోవాలన్న ఆశతో తన అలలతో అనునిత్యం పోరాడుతున్న సముద్రం కూడా ఒంటరే. జీవితంలో ఎదగడానికి అనుక్షణం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని ప్రయత్నించే మనిషి కూడా ఒక ఒంటరే.

# లంబాడీల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

**తొర్రూరు, విశాలభారతి:**
గిరిజన లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని 5వ వార్డు బంజారా నగర్ (దుబ్బ తండ) లో సోమవారం రాత్రి తీజ్ పండుగ వేడుకలను తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన సంప్రదాయం, భక్తి భావం, క్రమశిక్షణతో పాటు అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయాన్ని కనిపెట్టి ఆహారాన్ని పండించిన లంబాడ బంజారాలు జరుపుకునే అతి ముఖ్యమైన పండగ తీజ్ అని అన్నారు. గోర్ బంజారా సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా జరిపి జాతి ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపిటిసి



ధరావత్ జమున సోమన్న, 5వ వార్డు అధ్యక్షుడు ధరావత్ దేవేందర్, నాయకులు భూక్య హేమంత్, ధరావత్ నెహ్రు, నగేష్, ప్రతాప్, భూక్య గణేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

**కురవి, విశాలభారతి:**
ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు నిర్ణయించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కురవి మండల సమితి



ఆధ్వర్యంలో తహసిల్దార్ విజయ కి ప్రభుత్వ భూములు కాపాడాలని వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములు ఎండోమెంట్ భూములు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడంలో అధికారులు విఫలం కావడం తో అట్టి భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున వెంటనే సర్వే నిర్వహించి హద్దు రాళ్లను పాతి, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. హరిత హోటల్, ఎస్సీ హాస్టల్ భవనాలకు భూములను గుర్తించడంలో అధికారులు తాత్సర్యం చేయకుండా వెంటనే స్థలాలను గుర్తించి భవనాలు నిర్మాణాలు అయ్యేటట్టు ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బస్వ శ్రీనివాస్, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి




- హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని సూర్య నగర్ కాలని నందు ఉన్నటువంటి నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిలుగా హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అంకితభావం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని తద్వారా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని వారికి పిలుపునిచ్చారు . ముఖ్యంగా సత్ప్రవర్తనతో ఉన్నతమైన కొత్త ఆలోచనలతో తాము ఎంచుకున్న రంగాలలో పురోగమించాలన్నారు. అదేవిధంగా ఉత్తమమైన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు . అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకరణ కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు, ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి , మానస , ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని , మహేశ్వరి, మీనా ,కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్, దివ్య , ప్రియాంక సాఫ్ట్ స్కిల్స్ రీజనల్ హెడ్ జోజి రెడ్డి ,అకడమిక్ డీన్స్ ,వైస్ ప్రిన్సిపల్స్ , పిఇటీలు బోధనేతర సిబ్బంది తో పాటు పేరెంట్స్ పాల్గొన్నారు.

# తొండ గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**తిరుమలగిరి, విశాలభారతి:**
అధిక వర్షం కారణంగా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సంబంధిత శాఖలు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గత రాత్రి తిరుమలగిరి మండలం, తొండ గ్రామంలో 1.80 మి మి ల ఆకస్మిక వర్షం కురవటం వల్ల గ్రామంలోని వరద ప్రభావిత లోతట్టు ప్రాంతమైన 12 వ వార్డు లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వలిగొండ-తొర్రూరు జాతీయ రహదారి (193) తొండ గ్రామం వద్ద కమ్మంకుంట చెరువు కి వరద నీరు వెళ్లేందుకు కడుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. వరద నీరు చెరువులోకి వెళ్లేలా ఎక్కువ మిషనరిని ఉపయోగించి అడ్డంకులను తొలగించాలని, అలాగే సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరద పైపులు పరిశుభ్రం చేసి పరీక్షించిన తర్వాతనే ప్రజలకి త్రాగునీరు అందించాలని, అప్పటివరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తొండ గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని, అలాగే 5 రోజుల పాటు గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి ఇంటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఇంటి గోడలకు విద్యుత్ షాక్ రాకుండా చూడాలని, సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, చెరువుల కట్టలను పరిశీలించాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తిరిగి వర్షాలు వస్తే వరద ప్రభావిత ముంపు ప్రాంతాల ప్రజల కు సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు. తహసీల్దార్ హరి ప్రసాద్, ఎంపిడిఓ లాజర్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, ఎంపిఒ భీమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఆర్ ఐ లు సుజిత్, జార్జి రెడ్డి, అధికారులు, సిబ్బంది ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# నూతన వెంకటాపురం సీఐను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వెంకటాపురం సిఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన ముత్యం రమేష్ ను వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ను వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించడ%శీ% జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ స్థానికగా ఉన్న ప్రధాన సమస్యల గురించి వివరించడం జరిగింది. ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి, తదితరులు పాల్గొన్నారు.




# పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**గౌడ యువజన సంఘం మండల కమిటీ ఎన్నిక**

**తొర్రూరు-విశాలభారతి:**
ఈనెల 16న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌడ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండ ను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గౌడ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పబ్బాల రాము గౌడ్, మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాచర్ల వెంకన్న గౌడ్, అధ్యక్షులుగా బొమ్మెర వినోద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోమ్మగాని ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చీకటి దీలిప్, కుర్ర నరేష్, నలమాస సంపత్ కోశాధికారిగా దీకోండ శ్రీనివాస్, పట్టణ కమిటి అధ్యక్షులుగా బోమ్మగాని మనోజ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం సలహాదారులు గండి వీరేందర్ గౌడ్, వీరన్నగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు నలమాస సాయి, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బండి దీపక్ గౌడ్ గోపా తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్, గోపా మండల అధ్యక్షులు యాకన్నగౌడ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఖజానా జ్యువెలర్స్‌లో చోరీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్‌లో ఓ ప్రముఖ జ్యువెల్లర్ షాపులో చోరీ జరిగింది. కొందరు దుండగులు ఆయుధాలతో వచ్చి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చందానగర్‌లోని ఖజానా జ్యువెల్లర్స్ షోరూంలో మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ఆయుధాలతో వచ్చి కాల్పులు జరిపారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి కాలుకు బుల్లెట్ తగిలి గాయాలు అయ్యాయి. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సదరు వ్యక్తులు షోరూంలో ఉన్న వెండి ఆభరణాలను చోరీ చేసి అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు షోరూం యజమానుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అన్న వివరాలు తెలియాల్సి ఉందని, ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.